ది ఆంధ్రప్రదేశ్ స్టేట్ కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్

(గవర్నమెంట్ పార్ట్‌నర్డ్ షెడ్యూల్డ్ బ్యాంక్)

హెడ్ ఆఫీస్: 27-29-28, ఎన్.టి.ఆర్. సహకార భవన్, గవర్నర్ పేట, విజయవాడ-520002,

ఫోన్: 85004 84152, 94927 06760

బహిరంగ వేలము

(డిప్యూటీ రిజిస్ట్రార్, సహకార సంఘములు / ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ,
ది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార బ్యాంక్ లిమిటెడ్, విజయవాడ వారి ఉత్తర్వుల మేరకు)

డిక్రీదారు బ్యాంకు : ది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార బ్యాంక్ లిమిటెడ్, మంగళగిరి బ్రాంచ్

ARC No.137/TL/Vijayawada/2021, Dated 29.09.2022 **E.P.No.1389/309/1/Mangalagiri/2022**

తేది.27.03.2024 న బహిరంగ వేలం నిర్వహించడం కొరకు **తేది.27.02.2024** న నిర్ణీత ఫారం-8లో స్థిరాస్తి విక్రయానికి నోటీసు జారీ చేయబడినది.

అయినప్పటికీ **శ్రీ జొన్నల వీరప్రతాప్ రెడ్డి గారు, యజమాని : మెస్సర్స్ కార్తికేయ ట్రేడర్స్, ప్రధాన ఋణగ్రస్తులు / జెడిఆర్-1** వార్లు సదరు బహిరంగ వేలం ప్రకటనకు విరుద్ధంగా గౌరవ ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో **W.P.No.6763/2024 మరియు** అదే రిట్‌పిటీషన్‌లో **I.A.No. 1/2024** ను దాఖలు చేసారు. గౌరవ హైకోర్టు వారు సవరించిన ఋణ మొత్తం **రూ.55,28,462/-** (సబ్సిడీ మొత్తం రూ.20,00,000/- లు సర్దుబాటు చేసిన పిమ్మట)లోని 50 శాతం మొత్తాన్ని సదరు అర్జరు ప్రతి చేరిన తేదీ నుంచి గల ఆరు (6) వారాలలో జమచేయమని పిటీషనరు / జెడిఆర్-1 ను ఆదేశిస్తూ **తేది.27.02.2024 నాటి** బహిరంగ వేలం ప్రకటన పై స్టే (వాయిదా) జారీ చేస్తూ **I.A.No.1/2024** లో **తేది.21.03.2024** న ఉత్తర్వులు జారీ చేయడమైనది. గౌరవ హై కోర్టు వారి ఉత్తర్వులు **తేది.24.04.2024** లను పంపించినప్పటికీ, జెడిఆర్-1 వారు మొత్తం నికర బకాయిలో హైకోర్టు వారి 50 శాతం మొత్తం అనగా **రూ.27,64,231/-** లను నిర్ణీత ఆరు (6) వారాల నిర్దేశిత సమయంలోగా మరియు నేటివరకు అనగా **తేది.03.07.2024** వరకు కూడా చెల్లించలేదు. అందువలన గౌరవ హైకోర్టు వారు విధించిన 6 వారముల గడువు ముగిసినందున సదరు ఫారం-8 తేది.27.02.2024 ఎక్కడ అయితే గౌరవ హైకోర్టు వారి ఉత్తర్వుల మేరకు ఆపబడియున్నదో తిరిగి ఆ దశ నుండి ప్రారంభించుటకు నిర్ణయించడమైనది.

తీర్పు ఋణగ్రస్తులు : శ్రీ జొన్నల వీర ప్రతాప్ రెడ్డి, ప్రొప్రయిటర్ మెస్సర్స్ కార్తికేయ ట్రేడర్స్,
సహ తీర్పు ఋణగ్రస్తులు : శ్రీ జె. రమేష్ రెడ్డి, తండ్రి లేటు అంజి రెడ్డి, శ్రీమతి జె. మల్లేశ్వరి దేవి, భర్త రమేష్, శ్రీ జె. విద్యా సాగర్ రెడ్డి, తండ్రి. రమేష్ రెడ్డి
పైన తెలుపబడిన తీర్పు ఋణగ్రస్తుల నుండి బకాయి మొత్తం **తేది.30.06.2024 నాటికి రూ.55,69,324.46 పై (అక్షరాల యాభై ఐదు లక్షల అరవై తొమ్మిది వేల మూడు వందల ఇరవై నాలుగు రూపాయల నలభై ఆరు పైసలు మాత్రమే)** + తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు. పైన తెలుపబడిన తీర్పు ఋణగ్రస్తులు చెల్లించకపోయినందున ఈ దిగువ తెలుపబడిన టేబుల్-ఎ లో పేర్కొన్న మొత్తం తనఖా ఆస్తిలో నుండి టేబుల్-బి లో పేర్కొన్న స్థిరాస్తులను **నంబూరు గ్రామంలోని శ్రీ నాగవరపు అమ్మవారి దేవస్థానం ఎదురు ఖాళీ స్థలములో "ఎక్కడ ఉన్నది అలా", "ఏమి ఉన్నది అలా" & "ఎంత ఉంటే అంత" తేది.20-07-2024 న ఉ॥ గం॥ 11.00ల నుండి 02.00 గం॥ల వరకు** బహిరంగ వేలము ద్వారా విక్రయించబడును.

స్థిరాస్తి వివరములు

టేబుల్-ఎ

తనఖా ఉంచబడిన మొత్తం స్థిరాస్తి యొక్క షెడ్యూల్

క్ర.సం	విభజన దీడ్ నెం మరియు తేది	భూమి యొక్క విస్తీర్ణం	సర్వే నెం.	గ్రామం	టైటిల్ హోల్డర్
1)	బికె-1, సిఎన్‌నెం.2976/2017	151 చ॥గ॥లు	448	నంబూరు	శ్రీ జె. రమేష్ రెడ్డి
2)	దస్తావేజు నెం.2918/2017, ఉమ్మడి	58 చ॥గ॥లు	448	నంబూరు	జె. వీర ప్రతాప్ రెడ్డి
3)	ఎస్.ఆర్. (140), పెదకాకాని	58 చ॥గ॥లు	448	నంబూరు	జె. విద్యాసాగర్ రెడ్డి
4)	పట్టాదార్ పి.బి.ఎం.582/206383	ఎకరా 2.00	639	నంబూరు	జె. మల్లేశ్వరి దేవి
5)	పట్టాదార్ పి.బి.ఎం.582/206385	ఎకరా 1.36	639	నంబూరు	జె. రమేష్ రెడ్డి

1) **హద్దులు : తూర్పు :** పంచాయితీ బజార్ - 20-03", **పడమర :** కొండా సామ్రాజ్యం గారి ఆస్తి - 25-00", **ఉత్తరం :** పంచాయితీ బజార్ - 57-00", **దక్షిణం :** భీమవరపు శ్రీనివాస్ రెడ్డి, శేఖర్ రెడ్డి గార్ల ఆస్తి - 63-00".

2) **హద్దులు : తూర్పు :** పంచాయితీ బజార్ - 12-00", **పడమర :** జొన్నల శ్రీనివాస్ రెడ్డి గారి ఆస్తి - 12-00", **ఉత్తరం :** 3వ ఐటమ్ - 42-06", **దక్షిణం :** జొన్నల శ్రీనివాస్ రెడ్డి గారి ఆస్తి - 44-00".

3) **హద్దులు : తూర్పు :** పంచాయితీ బజార్ - 12-00", **పడమర :** జొన్నల శ్రీనివాస్ రెడ్డి గారి ఆస్తి - 12-00", **ఉత్తరం :** పంచాయితీ బజార్ - 41-00", **దక్షిణం :** 2వ ఐటమ్ - 42-06".

4) **హద్దులు : తూర్పు :** కెనాల్, **పడమర :** జొన్నల రమేష్ రెడ్డి గారి భూమి, **ఉత్తరం :** కూసం పాములరెడ్డి మరియు ఇతరులు యొక్క భూమి, **దక్షిణం :** జొన్నల సుబ్బారెడ్డి గారి భూమి.

5) **హద్దులు : తూర్పు :** జొన్నల మల్లేశ్వరిదేవి గారి భూమి, **పడమర :** జొన్నల పున్నా రెడ్డి గారి భూమి, **ఉత్తరం :** జొన్నల సాంబి రెడ్డి గారి భూమి, **దక్షిణం :** జొన్నల శ్రీనివాస రెడ్డి గారి భూమి.

టేబుల్-బి

తనఖా ఉంచబడిన మొత్తం స్థిరాస్తిలో నుండి బహిరంగ వేలము వేయు స్థిరాస్తి యొక్క షెడ్యూల్

క్ర.సం	విభజన డీడ్ నెం మరియు తేది	భూమి యొక్క విస్తీర్ణం	సర్వే నెం.	గ్రామం	టైటిల్ హోల్డర్
4)	పట్టాదార్ పి.బి.ఎం.582/206383	ఎకరా 2.00	639	నంబూరు	జె. మల్లేశ్వరి దేవి
5)	పట్టాదార్ పి.బి.ఎం.582/206385	ఎకరా 1.36	639	నంబూరు	జె. రమేష్ రెడ్డి

4) హద్దులు : తూర్పు : కెనాల్, **పడమర :** జొన్నల రమేష్ రెడ్డి గారి భూమి, **ఉత్తరం :** కూసం పాములరెడ్డి మరియు ఇతరులు యొక్క భూమి, **దక్షిణం :** జొన్నల సుబ్బారెడ్డి గారి భూమి.

5) హద్దులు : తూర్పు : జొన్నల మల్లేశ్వరిదేవి గారి భూమి, **పడమర :** జొన్నల పున్నా రెడ్డి గారి భూమి, **ఉత్తరం :** జొన్నల సాంబి రెడ్డి గారి భూమి, **దక్షిణం :** జొన్నల శ్రీనివాస రెడ్డి గారి భూమి.

పైన తెలుపబడిన స్థిరాస్తుల బహిరంగ వేలములో పాల్గొనదలచినవారు ధరావత్తు రూపేణా చూపబడిన మొత్తము **రూ.10,000/-** లు నగదు రూపముగా **సేల్ ఆఫీసర్, O/o డిప్యూటీ రిజిస్ట్రారు / ఓ.యస్.డి, ది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార బ్యాంక్, గవర్నర్‌పేట, విజయవాడ** వేలము ముందురోజు కాని లేదా వేలము రోజు **ఉ॥ గం॥ 11.00 లకు** జమ చేయవలయును.

గమనిక :

1. వేలములో నిర్ణయించిన పాట మొత్తములో 15% వెనువెంటనే సేల్ ఆఫీసర్ ఖాతాలో జమ చేయవలెను. లేని యెడల పాటదారుడు తాను చెల్లించిన ధరావత్తు తిరిగి ఇవ్వబడదు.
2. మిగిలిన సొమ్ము పాట తేది నుండి 15 రోజులలోగా జమ చేయవలెను. లేని యెడల పాటదారుడు తాను చెల్లించిన మొత్తము సొమ్ము తిరిగి ఇవ్వబడదు.
3. పాటదారుడు పాట సొమ్ము మొత్తముతో పాటు రాష్ట్ర ప్రభుత్వము వారు నిర్ణయించిన స్టాంపు డ్యూటీని కూడా జమచేయవలెను.
4. పై విధముగా చెల్లించని యెడల మళ్ళీ తిరిగి బహిరంగ వేలము ద్వారా అమ్మబడును. దీనికి అగు ఖర్చులకు మరియు ఏర్పడే ఇబ్బందులకు మొదటి పాటదారుడే బాధ్యత వహించవలెను.
5. వేలములో పాల్గొన్నవారు ఇతరుల తరపున అయితే వారి నుంచి వ్రాత పూర్వకముగా ఒక ఆమోదిత ఉత్తరమును దాఖలు చేయవలెను. లేని యెడల వేలము తిరస్కరించబడును.
6. వేలము తేది నుంచి 30 రోజుల తర్వాత, సేల్ కన్ఫర్మేషన్ సర్టిఫికేట్ రిజిస్ట్రారు గారిచే జారీ చేయబడును.
7. అత్యధిక పాటదారుడు మినహా ధరావత్తు సొమ్మును మిగతా పాటదారులందరికీ పాట అనంతరము అనగా సా॥ గం.5.00 లకు తిరిగి ఇవ్వబడును.
8. వేలము ఏ నిమిషములోనైనను ఎట్టి కారణము తెలుపకుండా నిలిపివేయుటకు, వాయిదా వేయుటకు, రద్దు పరచుటకు సేల్ ఆఫీసర్ గారికి సర్వహక్కులు గలవు.
9. బకాయి దారుడు పాట ముందురోజు సూర్యాస్తమయము లోపల తన ఋణమును పూర్తి పరిష్కారము కావించినచో పాట నిలిపి వేయబడును. ఆసక్తి కలిగిన పాటదారులు ఇతర వివరములకు **సేల్ ఆఫీసర్, O/o డిప్యూటీ రిజిస్ట్రారు / ఓ.యస్.డి, ది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార బ్యాంకు లి., గవర్నర్‌పేట, విజయవాడ, ఫోన్ : 85004 84152 మరియు బ్రాంచ్ మేనేజర్ మంగళగిరి బ్రాంచ్, ఫోన్ : 94927 06760** వారి కార్యాలయ సమయములో సంప్రదించవచ్చును.

సం/- సేల్ ఆఫీసర్, O/o డిప్యూటీ రిజిస్ట్రార్ / ఓ.యస్.డి.
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార బ్యాంకు లి., గవర్నర్‌పేట, విజయవాడ

స్థలము : విజయవాడ
తేది : 03.07.2024